teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 219 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 13 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## భారత గగనతలానికి రాఫెల్ కవచం

114 యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

ఉద్రిక్తతల వేళ వైమానిక దళానికి లభించనున్న బలం




05




## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు కలకలం

గల్ఫ్ ఎయిర్ విమానానికి బెదిరింపు

గాల్లో ఉండగానే ఈమెయిల్

అప్రమత్తమైన పైలట్

ఐసోలేషన్ బేలో విమానం తనిఖీ

.. వివరాలు 2లో



## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

15 రోజుల్లో కొత్త హెల్త్ స్కీమ్ షురూ

వేతనంలో కోత.. ప్రభుత్వ వాటా

ఈహెచ్‌ఎస్ ట్రస్ట్ కీలక నిర్ణయం

.. వివరాలు 2లో



# రోడ్డు ప్రమాదాలకు చెక్



### వాహనాలకు క్యూఆర్ కోడ్ రిఫ్లెక్టివ్ టేపులు తప్పనిసరి

**ఫిబ్రవరి 20 నుంచి అమలు**

### రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా కొత్త నిబంధనలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రవాణా శాఖ మరో కీలక అడుగు వేసింది. రాత్రి సమయాల్లో రహదారులపై వాహనాలు స్పష్టంగా కనిపించేలా చూసేందుకు, ఫిబ్రవరి 20 నుంచి అన్ని రవాణా వాహనాలకు క్యూఆర్ కోడ్ ఆధారిత రిఫ్లెక్టివ్ టేపులు, రియర్ మార్కింగ్ ప్లేట్లను ప్రభుత్వం తప్పనిసరి చేసింది.



02


## హైడ్రా భారీ మెరుపు దాడి

మాదాపూర్‌లో రూ. 2,200 కోట్ల విలువైన భూమి స్వాధీనం

ప్రజావాణి ఫిర్యాదుతో రంగంలోకి కమిషనర్ రంగనాథ్

క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాల కూల్చివేత

2




## తెలంగాణ పల్లెలకు కేంద్రం ఊరట

- మరో రూ. 387 కోట్ల నిధులు విడుదల
- ఇంకా రావాల్సింది రూ. 2,400 కోట్లు
- మిగిలిన నిధులు ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి




హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రామపంచాయతీలకు కేంద్ర శుభవార్త. వారంరోజుల క్రితం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో భాగంగా తొలివిడతలో రూ.259.36 కోట్లు రిలీజ్ చేసింది. తాజాగా మరో రూ.387 కోట్ల నిధులను

మిగతా 2 లో

## నేనే రాజు.. నేనే మంత్రి

- 2029లో జమిలీ ఎన్నికలు ఖాయం
- కేసీఆర్ అరెస్ట్‌పై క్లారిటీ ఇచ్చిన సీఎం
- నాకు ఎవరూ పోటీ లేరు
- ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ బిజీబిజీగా కొనసాగుతోంది. గురువారం ఉదయం నుంచి ఆయన ముగ్గురు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో

మిగతా 2 లో



## గురుకులాల్లో పురుగుల అన్నం

- పాఠశాల నుండి వర్సిటీల వరకు నిరసనలు వ్యక్తం
- ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం..?
- రేవంత్ ప్రభుత్వంపై హరీష్ రావు ఫైర్





హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): గురుకులాలు, ఓయూలో భోజనం బాలేదని విద్యార్థులు రోడ్డెక్కుతున్నా ప్రభుత్వం

మిగతా 2 లో




## తెలంగాణ రెవెన్యూ శాఖలో విప్లవాత్మక మార్పు

గ్రామ పాలన అధికారి పోస్టుల భర్తీకి సర్వీస్ రూల్స్ విడుదల

పాలన బలోపేతానికి 10,954 జీపీఓ పోస్టుల కేటాయింపు

జిల్లా యూనిట్‌గా కలెక్టర్ల పర్యవేక్షణ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రెవెన్యూ శాఖలో గ్రామ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ గ్రామ పాలన అధికారి

మిగతా 2 లో

## తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్సే

రాబోయేది మన ప్రభుత్వమే.. కేటీఆర్ ధీమా వ్యక్తం






## 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సందడి

టాలీవుడ్ నామినేషన్ల ప్రకటన

బ్లాక్ లేడీ కోసం తగ్గని పోటీ

ఉత్తమ చిత్రం రేసులో దిగ్గజాలు




05

## ఎర్రకోట పేలుడు వెనుక జైషే హస్తం

ఐక్యరాజ్యసమితి సంచలన నివేదిక

దేశాన్ని వణికించిన ఘటనపై కొనసాగుతున్న విచారణ




05

## సీబీఎస్ఈ కీలక నిర్ణయం


- 12వ తరగతి పేపర్ల దిద్దుబాటు డిజిటల్ మయం
- ఫిబ్రవరి 17 నుంచి కొత్త పద్ధతి అమలు
- ఫలితాల్లో పొరపాట్లకు చెక్




02

# రోడ్డు ప్రమాదాలకు చెక్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రవాణా శాఖ మరో కీలక అడుగు వేసింది. రాత్రి సమయాల్లో రహదారులపై వాహనాలు స్పష్టంగా కనిపించేలా చూసేందుకు, ఫిబ్రవరి 20 నుంచి అన్ని రవాణా వాహనాలకు క్యూఆర్ కోడ్ ఆధారిత రిఫ్లెక్టివ్ టేపులు, రియర్ మార్కింగ్ ప్లేట్లను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఈ నిబంధన పాటించని వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జారీ చేయబోమని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వాహనాలకు సాధారణ రిఫ్లెక్టివ్ టేపులు వాడుతున్నప్పటికీ వాటిలో నాణ్యత లేకపోవడం, నకిలీ టేపుల వాడకం వల్ల ఆశించిన ఫలితం ఉండటం లేదని ప్రభుత్వం గుర్తించింది. అందుకే 1989 కేంద్ర మోటారు వాహనాల నియమాలు ప్రకారం, కొత్తగా క్యూఆర్ ఆధారిత మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ను ప్రవేశపెట్టారు. ఈ విధానంలో టేపులపై తెలంగాణ రవాణా శాఖ లోగో, హోలోగ్రామ్, ప్రత్యేక సీరియల్ నంబర్‌తో కూడిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. అధికారులు దీన్ని స్కాన్ చేయడం ద్వారా అది అసలైనదా కాదా అని వెంటనే గుర్తిస్తారు.



### అనుమతి పొందిన సంస్థలు

ప్రభుత్వం కేవలం 5 ప్రముఖ కంపెనీలను మాత్రమే ఎంపానెల్ చేసింది. అందులో ఎం ఇండియా లిమిటెడ్, ఒరఫఫోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అవెరి డెన్నిసన్ ఇండియా, గ్లోడియన్ రిఫ్లెక్టివ్, డోమింగ్ రిఫ్లెక్టివ్ మెటీరియల్స్ సంస్థలు వాటి అధీకృత డీలర్ల వద్ద మాత్రమే వాహనదారులు తమ వాహనాలకు రిఫ్లెక్టివ్ టేపులు వేయించుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు వాహన యజమానుల నుంచి అదనపు వసూళ్లకు తావు లేకుండా ప్రభుత్వం ధరలను ఖరారు చేసింది. ఇందులో అఫిక్సేషన్, సర్టిఫికేట్ ఛార్జీలు కూడా కలిసి ఉంటాయి. జు 20వీవీ మీటరుకు రూ.79.80 నుంచి రూ.85, జు 50వీవీ మీటరుకు రూ.145 నుంచి రూ151.80, జ3/జ4 ప్లేట్లు జతకు రూ.2500 నుంచి రూ.2,900 వరకు, రిఫ్లెక్టర్లకు (40వీవీ/80వీవీ)కు రూ.35 నుంచి రూ.60 వరకు చార్జ్ చేస్తారు. అయితే, వాహనాలకు టేపులు అమర్చిన తర్వాత డీలర్లు కనీసం 2 ఏళ్ల వారంటీతో కూడిన అఫిక్సేషన్ సర్టిఫికేట్ ఇస్తారు. తనిఖీల సమయంలో రవాణా అధికారులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ధృవీకరిస్తారు. ఒకవేళ నకిలీవని తేలితే సదరు సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటారు. తయారీ సమయంలోనే టేపులు ఉన్న కొత్త వాహనాలకు ఈ వెరిఫికేషన్ అవసరం లేదు. రవాణా వాహనాల యజమానులు గడువులోపు తమ వాహనాలకు అధీకృత డీలర్ల వద్ద రిఫ్లెక్టివ్ టేపులు అమర్చుకుని, రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని రవాణా శాఖ విజ్ఞప్తి చేసింది.

## నేనే రాజు.. నేనే మంత్రి

మొదటి పేజీ తరువాయి

పాటు అశ్వినీ వైష్ణవ్‌లను కలిశారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో పాటు రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం బయటకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029లో దేశంలో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని తెలంగాణకు 'నేనే రాజు.. నేనే మంత్రి' అని కామెంట్ చేశారు. తనకు ఎవరూ పోటీ కాదని అన్నారు. మరో పదిన్నరేళ్ల పాటు తానే సీఎంగా ఉంటానని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరిందని అన్నారు. అన్ని కేసుల్లో దర్యాప్తు ఆధారంగానే ముందుకెళ్తామని పేర్కొన్నారు. తమకు కేసీఆర్‌పై కక్ష సాధింపు లేదన్నారు. ఒకవేళ కేసీఆర్‌ను జైల్లో వేయాలనుకుంటే నిబంధనల ప్రకారమే వెళ్తామని పేర్కొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ శాఖలో విప్లవాత్మక మార్పు




మొదటి పేజీ తరువాయి

సబార్డినేట్ సర్వీస్ రూల్స్-2025 పేరుతో కొత్త నిబంధనలను ఖరారు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పరిపాలనను పటిష్టం చేసేందుకు 10,954 గ్రామ పాలన అధికారి పోస్టులను ప్రభుత్వం కేటాయించింది. గతంలో పనిచేసిన వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్లలో క్రమబద్ధీకరించబడిన వీఆర్ఏలను ఈ పోస్టుల్లో నియమించనున్నారు. వీటితో పాటు నేరుగా నియామకం ద్వారా కూడా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

### అర్హతలు, వయో పరిమితి

జీపీవో పోస్టులకు గాను నేరుగా నియామకమయ్యే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బదిలీ ద్వారా వచ్చే మాజీ వీఆర్వో, వీఆర్ఏ అభ్యర్థులు డిగ్రీ లేదా ఇంటర్మీడియట్‌తో పాటు కనీసం ఐదేళ్ల సర్వీసు కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 34 ఏళ్ల మధ్య ఉండాలని పేర్కొన్నారు. అయితే, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్ల వయోసడలింపు ఉంటుందని సర్వీస్ రూల్స్‌లో స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు విధులకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఉంటుంది. నేరుగా నియామకమైన వారు విధుల్లో చేరిన రెండేళ్ల లోపు నిర్దేశిత పరీక్షలైన పవర్స్ అండ్ డ్యూటీస్ ఆఫ్ జీపీఓ, విలేజ్ మాన్యువల్ అఫ్ అకౌంట్స్, సర్వే ఎగ్జామ్స్ పాస్ అవ్వాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసిన తర్వాత కనీసం మూడేళ్ల పాటు ప్రభుత్వానికి సేవలు అందిస్తామని బాండ్ సమర్పించాల్సి ఉంటుంది.

### పదోన్నతులు, ఇతర వివరాలు

జీపీఓ కేడర్‌లో పనిచేస్తున్న వారికి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందే అవకాశం కల్పించారు. ఇందుకోసం 60:40 నిష్పత్తిని అమలు చేయనున్నారు. ఈ పోస్టులకు జిల్లా కలెక్టర్ నియామక, క్రమశిక్షణా అధికారిగా వ్యవహరిస్తారు. జిల్లాను ఓ యూనిట్‌గా పరిగణించి నియామకాలు, బదిలీలు చేపడతారు. ఈ నిబంధనల అమలుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ ను ప్రభుత్వం ఆదేశించింది.

## గురుకులాల్లో పురుగుల అన్నం

మొదటి పేజీ తరువాయి

పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి గురుకులాల్లో ఉన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించలేరా? అని ప్రశ్నించారు. కల్తీ ఆహారం తమకొద్దని నారాయణఖేడ్ మండలం ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కడం, భోజనం బాగుండటం లేదని హైదరాబాద్ నడిగడ్డపై ఉస్మానియా విద్యార్థులు రాత్రి నుంచి నిరసన చేయడం సీఎంకు కనిపించడం లేదా అని నిలదీశారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నా విద్యాశాఖను తనవద్దే ఉంచుకున్న సీఎం ఉలుకు పలుకు లేకుండా ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు.

### మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది


నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించే తీరిక లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఉస్మానియాకు వెళ్లి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రెండున్నరేండ్లుగా చేసిన అభివృద్ధి ఏముంది? మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది అనడానికి ముఖ్యమంత్రి పర్ఫెక్ట్ ఉదాహరణ అని హరీష్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే అంటూ ఇప్పటి వరకు 62 సార్లు ఢిల్లీకి పోయిన రేవంత్ రెడ్డి ఏం సాధించారో మొన్నటి కేంద్ర బడ్జెట్ తోనే తేటతెల్లమైందన్నారు. ఒకవైపు గురుకులాల ఖ్యాతిని మసకబార్చిన రేవంత్ రెడ్డి, మరో వైపు అంచనాలు పెంచి కమీషన్లు దండుకోవడానికే యంగ్ ఇండియా స్కూల్స్ పేరిట భారీ నాటకానికి తెరతీసిండని దుయ్యబట్టారు. కూట్లో రాయి తీయలేనోడు, ఏట్లో రాయి తీస్తడన్న చందంగా గురుకులాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం, అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పురుగుల్లేని అన్నం కోసం విద్యార్థులు నడిరోడ్డెక్కి నిరసన తెలియచేయాల్సిన దుస్థితి కల్పించడమేనా ఇందిరమ్మ రాజ్యం? ఉస్మానియా విద్యార్థులు, తల్లిదండ్రులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా అవమానించడమేనా మీ ప్రజాపాలన? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరిపాలన అంటే ప్రగల్భాలు పలకడం కాదు, ప్రతిపక్షాలపై బూతుల వర్షం కురిపించడం అంతకంటే కాదన్నారు. హార్వార్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయానికి వెళ్లి వచ్చినా కూడా.. సీఎం రేవంత్ విద్య పట్ల, విద్యార్థుల పట్ల ప్రాధాన్యం చూపకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మీద దృష్టి సారించి, గురుకుల విద్యార్థులకు పురుగుల్లేని భోజనం అందించాలని, ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## సీబీఎస్ఈ కీలక నిర్ణయం

**12వ తరగతి పేపర్ల దిద్దుబాటు డిజిటల్ మయం**


**ఫిబ్రవరి 17 నుంచి కొత్త పద్ధతి అమలు.. ఫలితాల్లో పొరపాట్లకు చెక్**

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కేంద్ర మాధ్యమిక విద్యా బోర్డు విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. 2026 విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి సమాధాన పత్రాల దిద్దుబాటు కోసం ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభం కానున్న పరీక్షల ఫలితాల ప్రక్రియలో మరింత వేగం, పారదర్శకత తీసుకురావడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఈ విధానం ప్రకారం, విద్యార్థులు రాసిన ఫిజికల్ ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి డిజిటల్ రూపంలోకి మారుస్తారు.




అనంతరం ఉపాధ్యాయులు కంప్యూటర్ స్క్రీన్‌పైనే ఆ పత్రాలను మూల్యాంకనం చేస్తారు. మార్కుల లెక్కింపు సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా జరుగుతుంది. ఈ నూతన విధానం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సీబీఎస్ఈ బోర్డు తెలిపింది. ముఖ్యంగా, మార్కుల లెక్కింపులో మనుషుల వల్ల జరిగే పొరపాట్లు పూర్తిగా తొలగిపోతాయి. దీనివల్ల ఫలితాల వెల్లడి తర్వాత విద్యార్థులు మళ్లీ రీ-వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా, పేపర్లను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే ఖర్చు, సమయం ఆదా అవుతుంది. ఉపాధ్యాయులు తమ సొంత పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్‌ల నుండే ఈ ప్రక్రియలో పాల్గొనే వెసులుబాటు కల్పించబడింది. కాగా ఈ మార్పు ప్రస్తుతం కేవలం 12వ తరగతికి మాత్రమే పరిమితం చేయబడింది. 10వ తరగతి సమాధాన పత్రాలను మాత్రం ఈ ఏడాది కూడా పాత పద్ధతిలోనే (భౌతికంగా) దిద్దనున్నారు. ఈ డిజిటల్ మార్పుకు అనుగుణంగా పాఠశాలలు తమ కంప్యూటర్ ల్యాబ్‌లను సిద్ధం చేసుకోవాలని, కనీసం 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ వేగం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని సీబీఎస్ఈ ఆదేశించింది. విద్యార్థులు తమ సమాధానాలను స్పష్టంగా రాయాలని, ఎందుకంటే స్కాన్ చేసిన కాపీలను స్క్రీన్‌పై చూసేటప్పుడు స్పష్టత ఉండటం అత్యంత ముఖ్యంగా తెలుస్తుంది.

## హైడ్రా భారీ మెరుపు దాడి




హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న హైడ్రా నగర పరిధిలోని మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సమీపంలో భారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో ఖానామెట్ గ్రామ పరిధిలోని మొండికుంట చెరువు పరిసరాల్లో అక్రమంగా ఆక్రమించిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 2,200 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఫిర్యాదుతో రంగంలోకి

మొండికుంట చెరువు ఆనుకుని ఉన్న సర్వే నెం.53, 55 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు వెలిసినట్లుగా 'హైడ్రా ప్రజావాణి' ద్వారా అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందలాది తాత్కాలిక షెడ్లు, 30కి పైగా వాణిజ్య దుకాణాలను కూల్చివేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఒక ఆలయ ప్రహరీ గోడను సాకుగా చూపి, ఆ చుట్టుపక్కల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. ఇక్కడ మెకానిక్ షెడ్లు, ఐరన్, స్టీల్ దుకాణాలను ఏర్పాటు చేసి, రూ.నెలకు లక్ష అద్దె వసూలు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు.

### శాటిలైట్ ఆధారాలతో నిర్ధారణ

ఈ ఆక్రమణలను నిర్ధారించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నుంచి సేకరించిన శాటిలైట్ చిత్రాలను అధికారులు వినియోగించారు. గత నెల జనవరి 31న నిర్వహించిన విచారణలో ఆక్రమణదారులు, రెవెన్యూ అధికారుల సమక్షంలోనే ఈ భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బాధితులకు తగిన సమయం ఇచ్చిన తర్వాతే, భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు.

## తెలంగాణ పల్లెలకు కేంద్రం ఊరట

మొదటి పేజీ తరువాయి




విడుదల చేసింది. గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల కూడా ఆలస్యమైంది. రెండు విడతల్లో కలిపి మొత్తం రూ.646.46 కోట్లను రిలీజ్ చేసింది. ఈ నిధులతో గ్రామ పంచాయతీల్లో పెండింగ్లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. ఇంకా రూ.2400 కోట్ల నిధులు కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు రావలసి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే కేంద్రం పెండింగ్ లో ఉన్న నిధులను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. కేంద్రం చెప్పిన నిబంధనలన్నీ రాష్ట్ర ప్రభుత్వం పాటించిందని, సకాలంలో ఫండ్స్ అందితేనే గ్రామాల రూపురేఖలు అభివృద్ధితో మారుతాయన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు కలకలం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): ఇటీవల కాలంలో శంషాబాద్ కు వచ్చే వెళ్లే విమానాలకు తరచూ బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. తాజాగా బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ కు బయల్దేరిన గల్ఫ్ ఎయిర్ లైన్స్ (+ఖీ -274) విమానానికి కూడా బాంబు బెదిరింపు రావడంతో ప్రయాణికులు భయాందోళన చెందారు. విమానం గాల్లో ఉండగానే ఈమెయిల్ రావడంతో అధికారులు, విమానసిబ్బంది, ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. పైలట్ అప్రమత్తమై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమన్వయంతో విమానాన్ని రన్ వే పై ఎమర్జెన్సీ ల్యాండ్ చేశారు. వెంటనే రన్ వే కు దూరంగా ఉన్న ఐసోలేషన్ బే కి తరలించి తనిఖీలు చేపట్టారు. ఎయిర్ పోర్ట్ భద్రతా బలగాలు, బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగి విమానం మొత్తాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. విమానంలో, ప్రయాణికుల లగేజీలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని అధికారులు నిర్ధారించడంతో అంతా హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకున్నారు. బాంబు బెదిరింపు మెయిల్ హోక్స్ మెయిల్ అని తేలింది. ఈ ఘటనతో ఇతర విమాన సర్వీసులకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినందుకు ఎయిర్ లైన్స్ యాజమాన్యం విచారం వ్యక్తం చేసింది. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి బాంబు బెదిరింపు మెయిల్ పంపింది ఎవరో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ విషయంలో కీలక అప్ డేట్ వచ్చింది. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యపై గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎస్ కె.రామకృష్ణారావు అధ్యక్షతన ఈహెచ్ఎస్ ట్రస్టు సమావేశం జరిగింది. సంబంధిత శాఖ అధికారులు, ఉద్యోగుల సంఘాలు హాజరైన ఈ సమావేశంలో ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం 15 రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం ఆరోగ్య పథకానికి చెల్లించేలా నిర్ణయించారు. అలాగే ఉద్యోగులు చెల్లించిన అంతే మొత్తం ప్రభుత్వం కూడా చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేయాలని సీఎస్ కె.రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు.



# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు






## 3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# కోశాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసిన డైరెక్టర్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): ఐడివోసిలోని జిల్లా కోశాధికారి కార్యాలయాన్ని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న బిల్లుల ఆన్‌లైన్ ప్రాసెసింగ్ విధానం, పెండింగ్ బిల్లుల స్థితి, జీతభత్యాల చెల్లింపులు, పెన్షన్ కేసుల పరిష్కారం వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల వినియోగం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. బిల్లుల ఆన్‌లైన్ నమోదు మరియు క్లియరెన్స్ ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పింఛనుదారులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు, రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లు తదితర అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, ఈ-ఆఫీస్ అమలు, డిజిటల్ విధానాల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన డైరెక్టర్, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు సత్వర సేవలు అందించాలని తెలిపారు. పనితీరులో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా కోశాధికారి జ్యోతి, సహాయ కోశాధికారి అజహర్ షరీఫ్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. రేపు శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు మరియు అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163-బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### ఆధ్యాత్మిక శోభతో రామప్ప ఆలయాన్ని సుందరీకరించాలి

### భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



వెంకటాపూర్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని సుందరీకరించాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి,ఆర్డీఓ వెంకటేష్ ఆలయ ఈవో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపల్ పరిధిలోని డిగ్రి కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ములుగు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 09 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులు, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డులకు గాను 07 టేబుల్స్ ఏర్పాటు చేసి 3 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




# ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



జనగామ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): జనగాం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ ఈ రోజు పరిశీలించారు. జనగాం పట్టణంలోని ఏకశిలా బి.ఎడ్. కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, టేబుల్ అమరికలు, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా చర్యలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, త్రాగునీరు--శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా మరియు ఇతర మౌలిక వసతులపై విపులంగా పరిశీలించి, కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా మరియు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలక దశ. ప్రతి అంశంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, పారదర్శకత మరియు సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో =ఙూ జనగాం, మున్సిపల్ కమిషనర్, జనగాం, ఇజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సమ్మక్క--సారలమ్మ జాతరలో మహిళా సంఘాలకు భారీ ఆదాయం

**రూ. 6 కోట్ల పెట్టుబడి.. రూ. 3 కోట్ల లాభం**

**అభినందించిన మంత్రి సీతక్క**

**ఇందిరా మహిళా శక్తి ఘన విజయానికి నిదర్శనం:మంత్రి సీతక్క**



ములుగు, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): సమ్మక్క--సారలమ్మ మహా జాతర--2026 సందర్భంగా ములుగు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లు భారీ ఆదాయాన్ని ఆర్జించాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని 10 మండలాలను కవర్ చేస్తూ మొత్తం 565 ఆదాయ యూనిట్లను ూ౦+ ల ద్వారా ఏర్పాటు చేయగా వారు జాతర సమయంలో రూ.3 కోట్లకు పైగా ఆదాయాన్ని సంపాదించారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని మేడారం జాతర ప్రాంగణంలో మహిళా సంఘాలకు అనుకూలమైన ప్రదేశాల్లో షాపులను కేటాయింప చేశారు. ములుగు జిల్లాలోని పది మండలాలకు చెందిన మహిళా సమాఖ్యల ద్వారా వివిధ రకాల వ్యాపార యూనిట్లు ఏర్పాట్లు చేయించి మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించారు. మంత్రి సీతక్క స్వయంగా ఈ యునిట్లను ప్రారంభించి వారి బిజినెస్ కు విస్తృత ప్రచారం కల్పించారు. ప్రభుత్వ ప్రోత్సాహకం, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించడంతో మహిళలు కూల్ డ్రింక్ సెంటర్లు, చికెన్ సెంటర్లు, ఇప్పపువ్వు లడ్డూ స్టాళ్లు, బ్యాంబూ చికెన్, క్యాంటిన్లు, స్నాక్స్ తదితర దుకాణాలను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించారు. జాతరలో ఏర్పాటు చేసిన స్టాళ్లు, ఇతర వ్యాపార కార్యకలాపాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని ఆర్థికంగా లాభపడ్డారు. ఈ వ్యాపారాల కోసం రూ.6 కోట్ల పెట్టుబడిని బ్యాంకులు, జిల్లా మహిళా సమాఖ్యల ద్వారా సమకూర్చగా.. మొత్తం రూ.9.12 కోట్ల ఆదాయం లభించింది. పెట్టుబడి ఖర్చులు పోగా రూ.3 కోట్లకుపైగా లాభం వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు అవుతున్న ఇందిరా మహిళా శక్తి ఘన విజయానికి ఇది నిదర్శనమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రొత్సాహకం, మహిళా సంఘాల పట్టుదల, ఆడ బిడ్డల శ్రమ ఫలితమని అభినందించారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడుతూ స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ఈ ప్రయాణం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు దృఢమైన పునాది వేసిందని మంత్రి ప్రశంసించారు.




# క్రీడలు యువతలో పోరాట పటిమను పెంపొందిస్తాయి

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ క్రికెట్ కప్ 2026 -- 8వ సీజన్ ఘన ప్రారంభం. 40కు పైగా జట్లతో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా పోటీలు, కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ కప్ 2026 -- 8వ సీజన్ గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. క్రీడా ఉత్సాహంతో నిండిన వాతావరణంలో ఈ టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని, ప్రారంభ బంతి వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఉద్యమకారుడు, రాష్ట్ర నిర్మాణ శిల్పి, అభివృద్ధి ప్రదాతగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. క్రీడలు యువతకు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు నేర్పుతాయని, గ్రామీణ మరియు కింది స్థాయిలో ఉన్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికి తీసి వారికి వేదిక కల్పించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రస్తుతం 8వ సీజన్‌కు చేరుకోవడం గర్వకారణమని తెలిపారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ పోటీలు, ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా వేదికగా మారాయని చెప్పారు. అనేక క్రీడా టోర్నమెంట్లకు మార్గదర్శకంగా నిలుస్తూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్‌ను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న కేసీఆర్ ఆర్గనైజర్స్ మరియు కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కాగా



ఈ టోర్నమెంట్ ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగనుంది. దాదాపు 40కు పైగా జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించనుందని నిర్వాహకులు తెలిపారు. యువకులు, విద్యార్థులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను వీక్షించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ టోర్నమెంట్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరుస్తున్న క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి: ₹51,116/-, రెండవ బహుమతి: ₹31,116/- అదనంగా, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్, ఉత్తమ ఆల్‌రౌండర్ మరియు మాన్ ఆఫ్ ది మ్యాచ్‌లకు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి మరియు నిర్వాహకులు షాకీర్, అస్లాం, వీరు, సిరాజ్, రాజేష్, రాంబాబు, కార్పొరేటర్స్ డివిజన్ ప్రెసిడెంట్ మాజీ కార్పొరేటర్స్,క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రైతులతో జిల్లా కలెక్టర్ ఆర్బిట్రేషన్ నిర్వహణ



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ చాంబర్లో గురువారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన సంగెం మండలంలోని రైతులతో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన 8 మంది రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని అన్నారు. ఈ ఆర్బిట్రేషన్ లో వరంగల్ ఆర్డీవో సుమ, సంగెం తహసిల్దార్ రాజ్ కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ ప్రసాద్, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌లి తెలిపారు. జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పైన సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం గూగుల్ మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభం అయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళి ప్రకారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో ప్రతి దశను స్పష్టంగా అమలు చేసే విధంగా అధికారులు, రిటర్నింగ్ అధికారులు (=ూ), సహాయ రిటర్నింగ్ అధికారులు (ూ=ూ), కౌంటింగ్ సూపర్వైజర్లు సిబ్బందికి ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద మూడు స్థాయిల లో భద్రతా ఏర్పాట్లు చేశామని సీసీ కెమెరాల పర్యవేక్షణలో మొత్తం ప్రక్రియ కొనసాగుతుందని అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లకు గుర్తింపు కార్డుల ఆధారంగా ప్రవేశం కల్పించేలా చూడాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే తెరవాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ పేపర్లను లెక్కింపు ఉంటుందని చెల్లుబాటు అయ్యే ఓట్ల ను , చెల్లని ఓట్ల లను వేరుచేయాలనీ అన్ని నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం మాత్రమే పోస్టల్ ఓట్లను లెక్కలో చేర్చలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం పోలింగ్ కేంద్రాల్లో వినియోగించిన బ్యాలెట్ బాక్స్‌లను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కింపు ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతం గా ముగిసేలా అధికారులు వారి విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ వీసీలో ఆర్డీవో లు, మాస్టర్ ట్రైనర్లు, ఆర్వో లు, ఏ ఆర్వో లు, కౌంటింగ్ సూపరవైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు

# కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు రద్దుకై సమ్మె

**ఈ నెల 12 సమ్మె జయప్రదం చేయండి**

**ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో పిలుపు**




భూపాలపల్లి, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు రద్దుకై ఫిబ్రవరి 12 సమ్మె దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మె చంప మీద కొట్టినట్టుగా జరిగిందని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కామ్రేడు మైనుద్దీన్ డిమాండ్ చేశారు. కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే విధంగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా గురించి కార్మికులపై నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలని కార్మికులపై మోపుతున్న పెనుబారాన్ని తగ్గించకపోతే నరేంద్ర మోడీ గద్దె తీయవలసిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిత్యం పోరాటాలలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందు వరుసలో నిలబడుతుందని ఆయన ఇచ్చిన హామీ ఇచ్చారు. పార్టీ భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన శతాబ్ద కాలంలో ఏఐటీయుసీ నాయకత్వంలో భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాలు చేసి 2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల సంఘ హక్కు, సమ్మె హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. స్వతంత్రం వచ్చినప్పటినుండి కార్మికుల ప్రజల త్యాగాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను , దేశ సంపదను అదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు కారుచౌకగా దోచిబెడుతున్నారు. దేశం అప్పు 58 లక్షల కోట్ల నుండి 214 లక్షలకు పెరిగిందని, పేద ప్రజలపై భారం మోపి లక్షల కోట్ల రూపాయలు సంపన్నులకు రాయితీలు ఇస్తున్నారు. పర్మనెంట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంతో ఉద్యోగులను కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్న ఎల్ఐసి, బ్యాంకులు తదితర రంగాలను ప్రైవేటుకు దారాదత్తం చేస్తున్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని, అంగన్వాడి, మధ్యాహ్న భోజన, ఆశా భవన నిర్మాణ రంగం, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రు 26,000 అమలు చేయాలని, కనీస పెన్షన్ నెలకు 9000 రూపాయలు ఇవ్వాలని, రద్దుచేసి కార్మిక న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూ సి మండల అధ్యక్షులు భు ష్పక లింగమయ్య ూ×ఖజ డివిజన్ నాయకులు కంపల్లి ప్రేమయ్య, ూ×ఖీ జిల్లా నాయకులు యనమల నవీన్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామావత్ జోహార్ లాలు, భవనిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి దేవయ్య ,మండల ఉపాధ్యక్షులు వేముల ప్రవీణ్, నాగిళ్ల సహదేవ్ , గంగమ్మ , లక్ష్మమ్మ , సాలమ్మ , లాబాను , దావీద్ , పంత్య, వెంకటయ్య , మద్దెల పర్వతాలు, కడారి తిరుపతయ్య, మధ్యల లింగమ్మ, నాగార్జున, జగతయ్య, జంగయ్య , పారమేష్, భారతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదం

**11 తాటాకు పూరిళ్లు దగ్ధం**

అంబేడ్కర్ కోనసీమ : మామిడికుదురు మండలంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం వల్ల 13 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మరికొన్ని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా త్వరితగతినే మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో 13 కుటుంబాలకు చెందిన విలువైన గృహోప కరణాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి.

# ఎర్రకోట పేలుడు వెనుక జైషే హస్తం




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): బాంబ్ బ్లాస్ట్ కేసుకు సంబంధించి ఐక్యరాజ్య సమితి సంచలన నివేదిక వెల్లడించింది. ఎర్రకోట బాంబ్ బ్లాస్ట్ వెనక పాక్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగించే టెర్రరిస్ట్ గ్రూప్ జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) హస్తం ఉందని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి విశ్లేషణాత్మక మద్దతు, ఆంక్షల పర్యవేక్షణ బృందం 37వ నివేదికలో ఈ విషయం వెల్లడైంది. జైషే చీఫ్ మసూద్ అజార్ 2025, అక్టోబర్ 8న జమాత్-ఉల్-ముమినాత్ పేరుతో ప్రత్యేక మహిళా విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాడని నివేదిక పేర్కొంది. ఎర్రకోట బ్లాస్ట్‌కు పాక్ కేంద్రంగా పని చేసే జైషే బాధ్యత వహించిందని ఇండియా యూఎన్‌కు తెలిపింది. ఇక, పాక్ తనకు అలవాటైన అబద్ధాలనే మళ్లీ పునరావృతం చేసింది. పాకిస్థాన్‌లో జైషే, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలు యాక్టివ్‌గా లేవని చెప్పింది.

**ఎర్రకోట బాంబ్ బ్లాస్ట్:**

2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది. ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్ఐఏ విచారణ వేగవంతం చేసింది. పేలుడు వెనుక ఉన్న మొత్తం నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడానికి వివిధ రాష్ట్ర పోలీసు విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకుపోతుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.

# తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్సే



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు. శేరిలింగపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు. అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను. ఓటు ఎవరికి వెయ్యాలి, ఎందుకు వెయ్యాలో ఆలోచన చెయ్యండని. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో ఎగిరేది మాత్రం గులాబీ జెండానే. గ్రేటర్ హైదరాబాద్ లో కొందరు నాయకులు పార్టీ మారిన, కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్ లోనే ఉన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ లేదు. కేసీఆర్ హయంలో శాంతి భద్రతలు అద్భుతంగా ఉండేవి' అని పేర్కొన్నారు.

# భారత గగనతలానికి రాఫెల్ కవచం



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): భారత వైమానిక దళాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3.25 లక్షల కోట్ల వ్యయంతో 114 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో 88 సింగిల్ సీటర్లు, 26 డబుల్ సీటర్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా కేవలం 18 విమానాలు మాత్రమే ఫ్రాన్స్ నుంచి నేరుగా రానున్నాయి మిగిలిన 90 కంటే ఎక్కువ విమానాలను ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ సంస్థ సహకారంతో భారత్‌లోనే తయారు చేయనున్నారు. రాఫెల్ యుద్ధ విమానాల విడి భాగాల తయారీ కోసం హైదరాబాద్‌లో ఓ అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

**సరిహద్దుల వెంట ఉద్రిక్తతలతో**

అయితే, ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వద్ద 30 స్క్వాడ్రన్లు మాత్రమే ఉన్నాయి. ఈ కొత్త విమానాల చేరికతో స్క్వాడ్రన్ల లోటు భర్తీ కానుంది. ఇప్పటికే ఉన్న 36 రాఫెల్స్, నేవీ కోసం ఆర్డర్ చేసిన 26 విమానాలతో కలిపి భారత్ వద్ద మొత్తం 176 రాఫెల్ యుద్ధ విమానాలు ఉండనున్నాయి. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత గగనతల రక్షణను పటిష్టం చేయడం ఈ డీల్ ప్రధాన ఉద్దేశమని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ విమానాల్లో అత్యాధునిక మీటియోర్, స్కాల్ప్ క్షిపణులు ఉంటాయి. ఇవి శత్రువుల లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలవు.

# త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ

## కేసీఆర్ అహంకారం వల్లే అధికారం పోయిందన్న కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వచ్చాక ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు తీరని అన్యాయం జరిగిందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావటం మన దౌర్భాగ్యం అని విమర్శించారు. గురువారం బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో పాల్గొని మాట్లాడిన కవిత కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాబోయే బడ్జెట్‌లో నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా ప్రకటించకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాను సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించడం లేదని ప్రొఫెసర్ కోదండరామ్‌ను హెచ్చరిస్తున్నానన్నారు. ఎందుకంటే ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి రేవంత్ రెడ్డితో కలవటంతోనే కాంగ్రెస్‌ను నమ్మామని కానీ వాళు రెండున్నరేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు.

**త్వరలో రాజకీయ పార్టీ:**

కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుట్టినట్లు ఉద్యమం అనే అగ్గి పుట్టాక 2001లో కేసీఆర్ పార్టీ పెట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని కవిత చెప్పారు. 1995లోనే వరంగల్ డిక్లరేషన్‌తో మలిదశ ఉద్యమం మొదలైందని ఈ ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి ఎంతోమంది విప్లవకారులు, ప్రజాసంఘాల నాయకులు కీలకంగా వ్యవహరించారన్నారుత్వరలోనే రాజకీయ పార్టీ పెట్టబోతున్నాం. పదేళ్లు బీఆర్ఎస్ కు ఉద్యమకారులు అధికారం ఇస్తే అన్ని చేదు జ్ఞాపకాలే మిగిలాయన్నారు. ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఈ విషయంలో ఉద్యమకారులు బయట ఉండి బాధపడితే నేను బీఆర్ఎస్‌లో ఉండి బాధపడ్డానన్నారు. మనవాళ్లే గాయం చేయటంతో నొప్పి ఎక్కువగా ఉంది. ఉద్యమకారుల కోసం మరో ఉద్యమం చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే రాజకీయ పార్టీ పెట్టబోతున్నామని ప్రకటించారు. మాది ఫక్తు రాజకీయ పార్టీ కాదని తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అన్నారు. అహంకారం, సహనశీలత లేకపోవటంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, సహనశీలత, భోళాతనం తెలంగాణ తత్వం అన్నారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్లేనని చెప్పారు.

**స్థానికులకు 20 శాతం రిజర్వేషన్లు:**

ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డిని బిల్డింగ్ బయటికి గుంజుతరని మనవాళ్లు కాదు. ధర్మం వైపు ఉండాలని శ్రీ కృష్ణుడు చెప్పారన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉంది. వారి కోసం పోరాటం చేస్తామన్నారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నిజానికి రాష్ట్రం రాగానే ఉద్యమకారులందరికీ మొదటి వరుసలోనే గౌరవం, ఆర్థిక వృద్ధి, రాజకీయ అవకాశాలు వస్తాయని భావించాం. కానీ ఆ విధంగా జరగకపోవటం చాలా బాధ కలిగించే అంశం అన్నారు. మన తెలంగాణ అనేది నిత్యం పోరాటాల గడ్డ అన్ని చెప్పారు. కేబీఆర్ పార్క్ వద్ద జయశంకర్ సార్ విగ్రహం పెట్టాలని అప్పటి మున్సిపల్ మినిస్టర్ ను ఎన్నోసార్లు రిక్వెస్ట్ చేశాను. ట్యాంక్ బండ్ పై కూడా జయశంకర్ సార్ విగ్రహం పెట్టుకోలేకపోయామన్నారు.

# సింగరేణికి పూర్తి స్థాయి సారథి


**నూతన సీఎండీగా జ్యోతి బుద్ధ ప్రకాశ్ కు బాధ్యతలు**

**సీఎస్ ఆదేశాలతో బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఏఎస్**



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కొంతకాలంగా ఇంచార్జ్ సీఎండీలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ కార్యకలాపాలు నడుస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ సంస్థ అదనపు బాధ్యతల్లో ఉన్న డి.కృష్ణ భాస్కర్ స్థానంలో జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను పూర్తి స్థాయి సీఎండీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం సీనియర్ ఐఏఎస్ అధికారి జ్యోతి బుద్ధ ప్రకాశ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్‌కు చెందిన బుద్ధ ప్రకాశ్ గతంలో ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా, రవాణా శాఖ కమిషనర్‌గా, వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన అపార అనుభవం ఉంది.

# 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సందడి




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): సినిమా ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లాక్ లేడీ అవార్డ్స్ కోసం సమయం ఆసన్నమైంది. సినీ తారలు, అభిమానులు ఏడాది పొడవునా ఎంతో ఆత్రుతగా ఎదురుచూసే 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ 2026 సందడి మొదలైంది. ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా ఈవెంట్‌కు సంబంధించి, నామినేషన్లను అధికారికంగా ప్రకటించారు. 2024లో విడుదలైన చిత్రాల నుంచి ఉత్తమ ప్రతిభను గుర్తించి ఈ అవార్డులను అందించబోతున్నారు. ఈ ఏడాది టాలీవుడ్ నామినేషన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పాత రికార్డులను తుడిచేసిన భారీ చిత్రాలతో పాటు, కంటెంట్ నమ్ముకుని వచ్చిన చిన్న సినిమాలు కూడా పోటీ పడుతుండటం విశేషం. ఈసారి 'బెస్ట్ ఫిల్మ్' కేటగిరీలో తీవ్రమైన పోటీ నెలకొంది. విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ, మాస్ జాతర 'పుష్ప: ది రూల్, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'హనుమాన్' రేసులో ముందున్నాయి. వీటితో పాటు విభిన్నమైన కథలతో మెప్పించిన 'లక్కీ భాస్కర్', చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయం సాధించిన '35 చిన్న కథ కాదు', యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'కమిటీ కుర్రోళ్లు' కూడా నామినేషన్స్ దక్కించుకుని ఆశ్చర్యపరిచాయి.




**బెస్ట్ దర్శకుడు:**

నాగ్ ఆశ్విన్ (కల్కి 2898ఏడీ)
ప్రశాంత్ వర్మ (హనుమాన్)
సుకుమార్ (పుష్ప: ది రూల్)
యధు వంశీ( కమిటీ కుర్రోళ్లు
వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
నంద కిశోర్(35 చిన్న కథ కాదు)

**బెస్ట్ హీరోయిన్:**

ఆషికా రంగనాథ్(నా సామి రంగ)
మీనాక్షి చౌదరి(లక్కీ భాస్కర్)
నివేథా థామస్(35 చిన్న కథ కాదు)
ప్రియాంక మోహన్(సరిపోతా శనివారం)
రష్మిక మందన్న(పుష్ప: ది రూల్)
అనుపమ పరమేశ్వరన్(టిల్లు స్క్వేర్)

**బెస్ట్ హీరో:**

దుల్కర్ సల్మాన్(లక్కీ భాస్కర్)
తేజా సజ్జా(హనుమాన్)
అల్లు అర్జున్(పుష్ప: ది రూల్)
నాని(సరిపోదా శనివారం)
జూనియర్ ఎన్టీఆర్(దేవర)
సిద్దు జొన్నలగడ్డ(టిల్లు స్క్వేర్)

**బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్**

దేవీశ్రీ ప్రసాద్(పుష్ప-2)
తమన్(గుంటూరు కారం)
జీవీ ప్రకాష్ కుమార్(లక్కీ భాస్కర్)
చైతన్ భరద్వాజ్(హరోంహర)
జెక్స్ బెజోయ్(సరిపోదా శనివారం)
గౌర హరి,అనుదీప్,కృష్ణ సౌరభ్(హనుమాన్)
అనిరుధ్ రవిచందర్(దేవర)

**సహాయక పాత్రల్లో మెప్పించిన నటీమణులు**

శ్రద్ధాశ్రీనాథ్(మెకానిక్ రాకీ)
రషి సింగ్ నందు(ప్రసన్న వదనం)
ఫరియా అబ్దుల్లా(మత్తు వదలరా-2)
శరణ్య ప్రదీప్( అంబాజీపేట మ్యారేజీ బ్యాండు)
అంజలి(గ్యాంగ్ ఆఫ్ గోదావరి)
వరలక్ష్మి శరత్ కుమార్(హనుమాన్)

**సహాయక పాత్రల్లో మెప్పించిన నటులు**

అమితాబ్ బచ్చన్(కల్కి2898ఏడీ)
ఫహాద్ ఫాజిల్(పుష్ప: ది రూల్)
ఎస్ జే సూర్య (సరిపోదా శనివారం)
ధనంజయ్(జీబ్రా)
వినయ్ రాయ్(హనుమాన్)

# 50 ఏళ్లకు పైబడిన వారు ఈ సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు..!




వయసు పైబడే కొద్దీ ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన తరువాత భావోద్వేగంగా చాలా మంది నిరాశకు గురవుతూ ఉంటారు. బాధ్యతలను నెమ్మదిగా పిల్లలకు అప్పగిస్తారు. దినచర్య కఠినంగా మారుతుంది. వైద్యులు, కుటుంబ సభ్యులు ఇచ్చే సలహాలను పాటించరు. వయసుపైబడే కొద్దీ విశ్రాంతి తీసుకోవడం సహజం. కానీ ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, కదలకుండా కూర్చోవడం వల్ల శక్తి నిల్వలు హరిస్తాయి. శరీరం అనారోగ్య సమస్యలను ఆహ్వానిస్తుంది. శరీరంలో బలహీనత పెరుగుతుంది. పనుల కోసం ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. 50 ఏళ్లు దాటిన తరువాత శరీరం అంతర్గత మార్పులకు లోనవుతుంది. ఎముకల సాంద్రత, కండర ద్రవ్యరాశి తగ్గుతుంది. నిద్ర నాణ్యత తగ్గుతుంది. అయితే వృద్ధాప్యం అనేది ఎవరికైనా అనివార్యం అని చెప్పవచ్చు. కానీ 50 ఏళ్లు దాటిన తరువాత కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. ఫిట్ గా ఉండడంతో పాటు మన పనులను మనమే చేసుకోగలుగుతాం. 50 ఏళ్లు దాటిన తరువాత ఫిట్ గా, ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## ఉదయం పూట ఇలా వద్దు..

వయసు పైబడిన తరువాత చాలా మంది ఉదయం పూట ఖాళీ కడుపుతో టీ, కాఫీలను బిస్కెట్లతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల అలసట పెరుగుతుంది. ప్రేగు కదలికలు నెమ్మదిస్తాయి. తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక ఇలా చేయడానికి బదులుగా గోరు వెచ్చని నీటిని తాగడం మంచిది. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. చాలా మంది ఉదయం పూట చేసే ఈ ఒక్క పని శరీర శక్తి స్థాయిల్లో మెరుగైన మార్పును తీసుకువస్తుంది. అలాగే ఉదయం పూట రాత్రంతా నానబెట్టిన మెంతి గింజల నీటిని తీసుకోవాలి. అలాగే మెంతులను నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వయసు పైబడిన వారిలో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక 50 ఏళ్లు దాటిన వారు ఇలా మెంతి గింజలను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

## విటమిన్ డి లోపం..

అలాగే వయసు పైబడిన వారిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో ఎముకలు బలహీనంగా తయారవ్వడం, అలసట, కండరాల నొప్పులు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక రోజూ ఉదయం పూట 15 నుండి 20 నిమిషాల పాటు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా నడవాలి. దీని వల్ల ఎముకలు బలంగా తయారవ్వుతాయి. అలసట తగ్గుతుంది. నిద్రనాణ్యత పెరుగుతుంది. ఇక వయసు పైబడిన వారు ఎక్కువగా చేసే తప్పుల్లో ఉదయం పూట అల్పాహారం తీసుకోకపోవడం కూడా ఒకటి. ఇలా చేయడం వల్ల కండరాలు బలహీనంగా తయారవుతాయి. కీళ్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక రోజూ ఉదయం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పెరుగు, పనీర్, మూంగ్ దాల్ వంటి వాటిని తీసుకునే ప్రయత్నం చేయాలి. ఈ అల్పహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలగడంతోపాటు వయసు పైబడడం వల్ల వచ్చే శరీర



క్షీణత తగ్గుతుంది.

## వాకింగ్ చేయాలి..

అలాగే రోజూ 45 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె బలంగా తయారవుతుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. సాధారణంగా వయసు పైబడిన తరువాత చాలా మందిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తి ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. కనుక వయసు పైబడిన తరువాత కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే చాలు వయసుపైబడినప్పటికీ ఉత్సాహంగా, ఫిట్ గా జీవించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# రోజు రోజుకీ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వాయు కాలుష్యం సమస్య..

## జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టమే..

రోజురోజుకీ పెరుగుతున్న వాయు కాలుష్యం పర్యావరణ సమస్య మాత్రమే కాదు ఇది పెరుగుతున్న ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని నిపుణులు పేర్కొంటున్నారు. నిరంతరం దగ్గు నుండి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి వరకు కలుషితమైన గాలి మన శ్వాసకోశ వ్యవస్థను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. ప్రపంచంలోని 100 అత్యంత కలుషిత నగరాల్లో 92 నగరాలు భారతదేశంలోనే ఉన్నాయి. ఈ జాబితాలో న్యూఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 99 శాతం మంది ప్రజలు భద్రతా ప్రమాణాలు సూచించిన దాని కంటే కలుషిత గాలిని పీల్చుకుంటున్నారు. దీంతో పర్యావరణ కాలుష్యం శ్వాసకోశ వ్యవస్థ పనితీరు దెబ్బతినడానికి ప్రధాన కారకంగా మారింది. కాలుష్య కారకాలు పరిమితిని దాటడం, పీల్చే కణ పదార్థం, రసాయనాలు వాయు నిర్మాణ మార్గానికి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తాయి.

## ధూమపానం చేయకపోయినా..

దహన ఉత్పన్న లోహాలు, సేంద్రీయ కార్బన్ కణాలు ఊపిరితిత్తుల కణజాలంలోకి లోతుగా చొచ్చుకుపోతాయి. ఇవి అల్వియోలీ, రక్తనాళాల మధ్య సన్నని అవరోధాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలిక మంట, అసాధారణ కణాల పెరుగుదలతో పాటు ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుంది. పొగమంచు కారణంగా ఆస్తమా దాడులు పెరుగుతాయి. సూక్ష్మకణాలు వాయు మార్గాలను ఇరుకు చేస్తాయి. దీంతో దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాయు కాలుష్యానికి గురి కావడం వల్ల ధూమపానం చేయని వారిలో కూడా క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వేగవంతంగా వస్తుంది. దీంతో ధూమపానం చేయని వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఊపిరితిత్తులతోపాటు ఈ సమస్యలు కూడా..

వాయు కాలుష్యం కారణంగా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని అంతేకాకుండా ఎక్కువగా మరణాలు హృదయ సంబంధ కారణాలతో ముడిపడి ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులే దెబ్బతింటాయని చాలా మంది భావిస్తారు కానీ ఇది మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. రక్తపోటు, రక్తహీనత, పునరుత్పత్తి సమస్యలు, చర్మం, జీర్ణ సమస్యలు ఇలా అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. అనేక వాయు కాలుష్య సంబంధిత రుగ్మతలు నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి. కనుక ఛాతీ ఎక్స్ రేలు, సిటి స్కాన్స్ వంటి పరీక్షలు చేయించుకోవాలి. అధిక వాయు కాలుష్యానికి గురి అయ్యే వారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వల్ల హాని ఎక్కువగా కలగకుండా ఉంటుంది. అలాగే వాయుకాలుష్యానికి గురి అయ్యే వారు శ్వాసకోశ రక్షణ పరికరాలను వాడడం మంచిది. దీని వల్ల నష్టం తగ్గుతుంది. ఇంట్లో ఎయిర్ క్వాలిటీని పరీక్షించుకోవడం, ఎన్95 లేదా ఎన్99 మాస్క్ లను వాడడం, ప్యూరిఫైయర్ లను ఉపయోగించడం వంటి పద్దతులను పాటించాలి. ఇలా చేయడం వల్ల వాయుకాలుష్యం కారణంగా ఊపిరితిత్తులకు, మొత్తం శరీరానికి కలిగే నష్టం తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు.



# రోజూ స్కిప్పింగ్ చేయడం మంచిదేనా?

ఇటీవలి కాలంలో మన జీవనశైలి చాలా మారిపోయింది. సమయానికి తినకపోవడం, తగినంత నిద్ర లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం, మరికొన్ని అనారోగ్యకరమైన అలవాట్లు ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. అయితే, ఆరోగ్యంగా ఉండటానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం. రోజూ 15 నిమిషాలు స్కిప్పింగ్ చేయవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు.

## గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది..

స్కిప్పింగ్ చేయడం వల్ల గుండెకు సంబంధించిన కండరాలు బలపడతాయి. ఇది గుండెకి అవసరమైన ఆక్సిజన్, పోషకాలు అందించే రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది.

## బరువు తగ్గడంలో సహాయపడుతుంది..

స్కిప్పింగ్ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. ఈ వ్యాయామం మీ జీవక్రియను పెంచుతుంది.

## ఎముకలు బలపడతాయి..

రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల కాళ్లు, తొడలు, భుజాలు, చేతులు వంటి కండరాలు బలపడతాయి. ఇది



ఆస్టియోపోరోసిస్, పగుళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బలహీనమైన కండరాలు ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

## డయాబెటిస్ నియంత్రణ..


స్కిప్పింగ్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇంకా, నిద్రలేమితో బాధపడేవారు కూడా రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల మంచిగా నిద్రపోతారు.

## ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది..

మీరు చిన్న విషయానికి కూడా ఒత్తిడికి గురైతే.. రోజూ 15 నిమిషాలు స్కిప్పింగ్ చేస్తే ఉపశమనం కలుగుతుంది.. ఇది శరీరంలో ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. ఈ వ్యాయామం మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మనస్సును ప్రశాంతపరచడంలో సహాయపడుతుంది.

అంతేకాదు, స్కిప్పింగ్ మీ శక్తిని పెంచడంతో పాటూ అలసటను తగ్గిస్తుంది. రోజూ శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. ఈ విధంగా రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# తగినంత నిద్ర లేకపోతే ఈ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందా.!



ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి, మొబైల్ వ్యసనం, మారుతున్న జీవనశైలి కారణంగా చాలా మందికి సరిపడా నిద్ర లేకుండా పోయింది. అందువల్ల ఆలస్యంగా నిద్రపోవడం, త్వరగా మేల్కొనడం, నిద్ర సమయాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణమైపోయింది. అయితే.. తగినంత నిద్ర(రోజుకు 7-9 గంటలు) లేకపోతే శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

## నిద్ర లేకపోవడం వల్ల వచ్చే వ్యాధులు

నిద్ర లేకపోవడం కారణంగా రక్తపోటు పెరిగిపోవచ్చు. ఇది గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి గుండెపోటు వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.

నిద్రలేమి చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. దీంతో డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది.

నిద్ర లేకపోవడం వలన జీవక్రియ మందగిస్తుంది. దానివల్ల బరువు పెరుగుతారు.

నిద్రలేమి.. ఆందోళన, నిరాశ, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను మరింత పెంచుతుంది.

నిద్రలేమి క్రమంగా రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. ఇది పలు ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది.

## బాగా నిద్రపోవాలంటే..

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, నిద్రలేవడం అలవాటు చేసుకోవాలి. పడక గదిని చీకటిగా, ప్రశాంతంగా ఉంచుకోవాలి. పడుకునే ముందు 1-2 గంటల పాటు మొబైల్/టీవీకి దూరంగా ఉండాలి. వీలైనంత వరకూ కెఫీన్(కాఫీ/టీ) వంటి వాటిని తగ్గించడం మంచిది.

# రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగితే.. జ్ఞాపకశక్తి మరింత మెరుగుపడుతుందా?



ఉదయం నిద్ర లేవగానే కాఫీ తాగేవారు చాలా మంది ఉంటారు. కాఫీ తాగితే ఆరోగ్యానికి మంచిదని రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగుతారు. అయితే, రోజూ ఇలా కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదేనా? 2-3 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే ఏం జరుగుతుంది? ఈ విషయంపై తాజా అధ్యయనం ఏం చెబుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

తాజా అధ్యయనంలో, రోజుకు 2-3 కప్పుల కాఫీ తీసుకోవడం వల్ల చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గిపోతుందని తేలింది. అలా అని.. రోజుకు 2-3 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే అదనపు ఆరోగ్య ప్రయోజనాలు ఏవీ ఉండవని స్పష్టం చేసింది. 43 సంవత్సరాల వయసున్న 1,31,821 మందిని అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు, 2-3 కప్పుల కాఫీ తాగేవారిలో అభిజ్ఞా సామర్థ్యం మెరుగుపడిందని కనుగొన్నారు. అయితే, కేవలం కెఫిన్ ఉన్న కాఫీ తాగిన వారికి మాత్రమే ఈ ప్రయోజనం ఉందని, కెఫిన్ లేని కాఫీ తాగిన వారికి ఉండదని స్పష్టం చేసింది. ఈ అధ్యయనం ప్రకారం, పదేళ్ల పాటు రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగిన వ్యక్తుల్లో చిత్తవైకల్యం (cognitive decline) రాకుండా ఉండే ప్రమాదం 20% తగ్గింది. అలాగే, 1-5 కప్పుల కాఫీ తాగేవారికి చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం 15% తక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనంలో మహిళలు, పురుషుల గురించి కూడా సర్వే నిర్వహించారు. 70 ఏళ్లు పైబడిన మహిళలకు కాఫీ తాగడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడిందని తేలింది.

# భారత్ ఆల్‌రౌండ్ షో

## నమీబియాపై ఘన విజయం.. రాణించిన హార్దిక్, ఇషాన్, వరుణ్





ఢిల్లీ : టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ టీమ్‌ఇండియా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. తొలి మ్యాచ్‌లో బ్యాటర్లు కాస్త తడబడినా గురువారం నమీబియాతో ఢిల్లీ వేదికగా జరిగిన పోరులో మాత్రం మెరుపులు మెరిపించడంతో ప్రత్యర్థిని 93 పరుగుల భారీ తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ 20 ఓవర్లకు 209/9 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 61, 6 ఫోర్లు, 5 సిక్సులు), హార్దిక్ పాండ్యా (26 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సులు) అర్ధ శతకాలతో రాణించారు. ఛేదనలో నమీబియా 18.2 ఓవర్లకు 116కే ఆలౌట్ అయింది. స్టీన్ కాంప్ (29) టాప్ స్కోరర్. వరుణ్ చక్రవర్తి (3/7), అక్షర్ పటేల్ (2/20) స్పిన్ మాయకు తోడు బ్యాట్‌తో అదరగొట్టిన హార్దిక్.. బంతి (2/21)తోనూ రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఆల్‌రౌండ్ షో తో రాణించిన హార్దిక్‌కే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

### ఇషాన్, హార్దిక్ మెరుపులు

నమీబియా ఆహ్వానం మేరకు ముందు బ్యాటింగ్ చేసిన భారత్ రెండో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. అభిషేక్ ఇంకా కోలుకోకపోవడంతో జట్టులోకి వచ్చిన సంజూ శాంసన్ (8 బంతుల్లో 22, 1 ఫోర్, 3 సిక్సులు) రెండో ఓవర్లో 6 ,6, 4తో ధాటిగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. కానీ మరో ఎండ్‌లో తిలక్ వర్మ (25) తో కలిసి ఇషాన్ బ్యాట్ ఝుళిపించాడు. స్మిత్ వేసిన ఆరో ఓవర్లో ఏకంగా 6, 6, 6, 6, 4తో 28 రన్స్ రాబట్టి 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఇషాన్ మెరుపులతో ఏడు ఓవర్లలోనే భారత స్కోరు 104/1తో పటిష్టమైన స్థితిలో నిలిచింది. అయితే 8వ ఓవర్లో ఎరాస్మస్.. ఇషాన్‌ను ఔట్ చేయడంతో స్కోరు వేగం నెమ్మదించింది. యూఎస్ఏతో మ్యాచ్‌లో రాణించిన కెప్టెన్ సూర్య (12).. బెర్నార్డ్ బౌలింగ్‌లో స్టంపౌట్ అవగా తర్వాతి ఓవర్లోనే ఎరాస్మస్, తిలక్‌నూ ఔట్ చేయడంతో 20 పరుగుల వ్యవధిలో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. కానీ హార్దిక్, దూబె (23) ఐదో వికెట్‌కు 39 బంతుల్లోనే 81 రన్స్ జోడించి భారీ స్కోరుకు బాటలు వేశారు. ఆరంభం నుంచే వేగంగా ఆడిన ఈ ఇద్దరూ.. 15వ ఓవర్లో 24, 16వ ఓవర్లో 16 రన్స్ పిండుకున్నారు. ఎరాస్మస్ ఒకే ఓవర్లో హార్దిక్, దూబెతో పాటు అక్షర్‌నూ ఔట్ చేసి పరుగుల వేగానికి అడ్డుకట్ట వేశాడు.

### నమీబియా టపాటపా

నిర్దేశిత 210 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా నిలకడ ప్రదర్శించలేకపోయింది. ఓపెనర్లు లారెన్ స్టీన్‌కాంప్(29), జాన్ ఫ్రైలింక్(22)ఒకింత మెరుగైన శుభారంభం అందించినా దాన్ని కొనసాగించడంలో విఫలమయ్యారు. ఈ ఇద్దరు టీమ్‌ఇండియా బౌలింగ్ దాడిని సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో ఆకట్టుకున్నారు. ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో ఫ్రైలింక్‌ను అర్ష్‌దీప్(1/36) ఔట్ చేయడం ద్వారా వికెట్ల ఖాతా తెరిచాడు. పవర్‌ప్లే ముగిసే సరికి నమీబియా వికెట్ నష్టానికి 57 పరుగులు చేసింది. కెప్టెన్ ఎరాస్మస్(18) వచ్చి రావడంతో దూకుడు ప్రదర్శించినా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. హార్దిక్‌పాండ్యా(2/21), వరుణ్‌చక్రవర్తి(3/7), అక్షర్‌పటేల్(2/20) వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టి భారత భారీ విజయంలో కీలకమయ్యారు.

### సంక్షిప్త స్కోర్లు :

భారత్: 20 ఓవర్లకు 209/9 (ఇషాన్ 61, శివమ్ 52, ఎరాస్మస్ 4/20, షికొంగొ 1/41);

నమీబియా: 18.2 ఓవర్లకు 116 ఆలౌట్ (స్టీన్ కాంప్ 29, ఫ్రైలింక్ 22, వరుణ్ 3/7, అక్షర్ 2/20)





# ఒమన్‌పై శ్రీలంక భారీ విజయం

### టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక వరుసగా రెండో విజయం

టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక వరుసగా రెండో విజయం నమోదు చేసింది. కొలంబో వేదికగా ఒమన్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో 105 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. లంక నిర్దేశించిన 226 పరుగుల ఛేదనలో ఒమన్ తేలిపోయింది. లంక బౌలర్లు విజృభించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులే చేయగలిగింది. దుష్మంత చమీర, మహీష్ తీక్షణ చెరో 2, దునిత్ వెల్లలాగే, డాసున్ హేమంత, కామిందు మెండిస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఒమన్ పవర్ ప్లే లోనే ఒమన్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆమిర్ ఖలీమ్ (6 పరుగులు), జితేందర్ సింగ్ (1 పరుగు), హమ్మద్ మీర్జా (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అప్పుడు క్రీజులోకి వచ్చిన మహ్మద్ నదీమ్, వాసిమ్‌తో కలిసి వికెట్ల పతనాన్ని కాసేపు అడ్డుకున్నాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. అయితే 11.5 వద్ద వాసిమ్‌ను తీక్షణ ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో తొలి బంతికే వినాయక్ శుక్లా (1 పరుగు) ఔట్ అయ్యాడు. ఇక ఒమన్‌లో నదీమ్ ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. కానీ, నదీమ్ కావాల్సినంత వేగాంగా పరుగులు చేయలేదు. అతడు ఈ ఇన్నింగ్స్‌లో 56 బంతులు ఆడినప్పటికీ చేసింది 53 పరుగులే. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. వాసిమ్ అలీ (27 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు మినహా మిగిలిన బ్యాటర్లెవరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివర్లో వికెట్లు పడుతున్న నదీమ్ క్రీజులో నిలబడి తమ జట్టును ఆలౌట్ గండం నుంచి తప్పించాడు. కాగా, టీ20ల్లో పరుగులు పరంగా ఇది శ్రీలంకకు రెండో అతిపెద్ద విజయం. 2007 వరల్డ్‌కప్‌లో కెన్యాపై 172 పరుగుల భారీ తేడాతో లంక నెగ్గింది. పరుగుల పరంగా లంక జట్టుకు ఇదే భారీ విజయం. అటు ఒమన్‌కు ఇదే అతి ఘోర ఓటమి. పొట్టి ఫార్మాట్‌లో 100కు పైగా పరుగుల తేడాతో ఓడిపోవడం ఇదే తొలిసారి. గతంలో ఒమన్ 2025 ఆసియా కప్‌లో పాక్‌పై 93 రన్స్‌తో ఓడింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (61 పరుగులు, 45 బంతుల్లో), పవన్ రత్నాయకే (60 పరుగులు, 28 బంతుల్లో; 8x4, 1x6), డాసున్ శనక (50 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. ఒమన్ బౌలర్లలో జితేన్ రామ్‌నంది 2, సఫ్యాన్ మహ్మద్, జయ్ ఒడెద్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ టోర్నీలో లంకకు ఇది వరుసగా రెండో విజయం. తొలుత ఐర్లాండ్‌పై గెలిచిన లంక, తాజాగా ఒమన్‌పై విక్టరీ కొట్టింది. దీంతో గ్రూప్ బీలో 4 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఇక శ్రీలంక తదుపరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా (ఫిబ్రవరి 16), జింబాబ్వే (ఫిబ్రవరి 19) ఆడాల్సి ఉంది.

# వరల్డ్‌కప్‌లో ఇటలీ తొలి విజయం

### నేపాల్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం



ప్రపంచకప్‌లో పసికూన ఇటలీ సంచలనం సృష్టించింది. టీ20 వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది. తాజాగా ముంబయి వేదికగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. నేపాల్ నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఇటలీ 12.4 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు జస్టిన్ మోస్కా (60 పరుగులు), ఆంథని మోస్కా (62 పరుగులు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దీంతో 44 బంతులు మిగిలుండగానే ఇటలీ విజయం సాధించింది.స్వల్ప లక్ష్య ఛేదనే అయినప్పటికీ నేపాల్ ఏదైనా అద్భుతం చేస్తుందేమోనని క్రికెట్ ఫ్యాన్స్ తొలుత భావించారు. అయితే ప్రత్యర్థి నేపాల్‌కు ఇటలీ ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. తొలి నుంచే ఎడాపెడా బౌండరీలు బాదేశారు. వీళ్లిద్దరి విధ్వంసంతో పవర్ ప్లేలోనే ఇటలీ వికెట్ నష్టపోకుండా 68 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన ఓపెనర్లు చెరో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే 10 ఓవర్లకు స్కోర్ 97కు చేరింది. ఇక 11, 12వ ఓవర్లో వరుసగా 14, 11 వచ్చాయి. ఆ తర్వాత 13వ ఓవర్లో రెండు సింగిల్స్ రావడంతో మ్యాచ్ ముగిసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన నేపాల్ 19.3 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆరిఫ్ షేక్ (27 పరుగులు) టాప్ స్కోరర్. రోహిత్ పౌడెల్ (23 పరుగులు), ఆసిఫ్ షేక్ (20 పరుగులు) ఫర్వాలేదనిపించారు. గతమ్యాచ్?లో మెరుపులు మెరిపించిన లోకేశ్ బమ్ (3 పరుగులు) తీవ్రంగా నిరాశపర్చాడు. చివర్లో కరణ్ కేసీ (18లి పరుగులు) బాదడంతో జట్టు స్కోర్ 120 దాటింది. ఇటలీ బౌలర్లలో క్రిషన్ 3, బెన్ 2, అలీ హసన్, జస్ప్రీత్ సింగ్, సమ్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఇదే టోర్నీలో రీసెంట్‌గా తొలి మ్యాచ్‌లో పటిష్ఠమైన ఇంగ్లాండ్‌ను ఓడించినంతపని చేసిన నేపాల్ ఈ మ్యాచ్‌లో కనీసం పోటీ ఇవ్వకపోవడం గమనార్హం. ఆ మ్యాచ్‌లో గెలుపు అంచులదాకా వెళ్లిన పసికూన నేపాల్, ఈసారి ఇటలీని చిత్తు చేస్తుందని మ్యాచ్‌కు ముందు అంతా అనుకున్నారు. కానీ సీన్స్ రివర్స్ అయ్యింది. తొలుత బ్యాటింగ్, తర్వాత బౌలింగ్ రెండు విభాగాల్లోనూ పూర్తిగా విఫలమై వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ఇక ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన ఇటలీ రెండో మ్యాచ్‌తో టోర్నీలో బోణీ కొట్టింది. అలాగే టీ20 ప్రపంచకప్‌లో 100 పరుగుల భాగస్వామ్యం చేసిన మూడో అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్టు) జట్టుగా ఇటలీ అరుదైన ఘనత సాధించింది. గతంలో ఒమన్ (2021), స్కాట్లాండ్ (2026) ఈ ఘనత సాధించాయి. వరల్డ్‌కప్‌లో తొలి విజయం సాధించిన ఇటలీని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ అభినందించాడు. "టీ20 ప్రపంచకప్‌లో తొలి విజయం అందుకున్న ఇటలీకి శుభాకాంక్షలు. ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ జట్టైన ఇటలీ క్రికెట్‌లోనూ తనదైన ముద్ర వేయడం, గ్లోబల్ లెవెల్‌కు వ్యాపిస్తుందని గుర్తుచేస్తుంది" అని సచిన్ ట్వీట్ చేశాడు.

# యూటర్న్‌తో పాక్ నవ్వుల పాలైంది

### పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)పై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. పీసీబీ యూటర్న్ స్పెషలిస్ట్ అని, అది చేసిన పనికి ప్రపంచం ముందు పాకిస్థాన్ నవ్వుల పాలైందని మండిపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న హైఓల్టేజ్ మ్యాచ్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్.. చివరకు ఐసీసీ చర్చలతో తలొగ్గింది. ఇతర దేశాల సూచనలతో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఆదివారం( ఫిబ్రవరి 15న) ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) యూటర్న్ తీసుకోవడంపై డానిష్ కనేరియా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీరు ఇలానే ఉంటుందని, తాను ముందే చెప్పానని గుర్తు చేశాడు. పీసీబీ నిలకడలేని స్వభావాన్ని ఎండగట్టాడు.'ప్రతిదానికి ఒక హద్దుంటుంది. ఈ డ్రామా ఇక్కడితో ఆగదని, వారు ఖచ్చితంగా తమ నిర్ణయాన్ని మార్చుకుంటారని నేను ముందే చెప్పాను. ఎందుకంటే వారు మాట మార్చడంలో నిపుణులు. యూటర్న్ స్పెషలిస్ట్‌లు. నిర్ణయాలు మార్చుకునేవారిలో వీళ్లను మించి మరెవ్వరినీ చూడలేదు. ఒక సమయంలో ఒకటి చెబుతారు, మరుక్షణమే పూర్తిగా భిన్నమైనది చెబుతారు. పాకిస్థాన్ ఈ చర్యలను చూసి ప్రపంచమంతా నవ్వుతోంది.' అని కనేరియా విమర్శలు గుప్పించాడు. పీసీబీ డ్రామాతో బంగ్లాదేశ్ సమస్యను ఐసీసీ పరిష్కరించింది. కానీ పాకిస్థాన్ బోర్డుకు బంగ్లాదేశ్ ఎప్పుడు సాయం చేసిందని కనేరియా నిలదీసాడు. 'మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పెద్ద ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడేమైంది? అకస్మాత్తుగా మిమ్మల్ని ఆడేలా మార్చిందేమిటి?" అంటూ పీసీబీ వైఖరిని నిలదీశారు. పీసీబీ యూటర్న్‌కు ఐసీసీ ఒత్తిడే ప్రధాన కారణం. భారత్‌తో ఆడేందుకు నిరాకరిస్తే, ఎదురయ్యే తీవ్ర పరిణామాలపై ఐసీసీ కఠినమైన హెచ్చరికలు జారీ చేసింది. ఐసీసీ సమావేశంలో భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల కోసం పాకిస్థాన్ డిమాండ్ చేసినప్పటికీ, ఐసీసీ విధించబోయే ఆంక్షలకు భయపడి నిర్ణయాన్ని మార్చుకోక తప్పలేదు. తమ మాట వినకపోతే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా.. నిషేధం కూడి విధిస్తామని పాకిస్థాన్‌ను ఐసీసీ హెచ్చరించింది. అంతేగాకుండా.., పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో పాల్గొనే విదేశీ ఆటగాళ్లకు నిరభ్యంతర పత్రాలు (ఎన్ఓసీలు) ఇవ్వబోమని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ తీవ్ర పరిణామాలను ఎదుర్కోనలేకనే పీసీబీ వెనక్కి తగ్గిందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలను కూడా కనేరియా తన వీడియోలో ప్రస్తావించాడు. 'భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామని అకస్మాత్తుగా ప్రకటించడంలో అర్థం లేదు. ఒక నిర్ణయం తీసుకున్నాక దానికి కట్టుబడి ఉండాలి. అకస్మాత్తుగా నిర్ణయాన్ని మార్చుకుని మీడియాలో సంచలనం సృష్టించడం పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ వివాదం భవిష్యత్తులో పీసీబీకి పెద్ద తలనొప్పిగా మారుతుంది. ఇదంతా చూస్తుంటే నాకు విడ్డూరంగా ఉంది. 24 గంటలు మీడియాలో ఉండాలని ఏదో ఒకటి చేసి, ఆ తర్వాత వెనక్కి తగ్గడం అనవసరం. ఐసీసీకి వ్యతిరేకంగా మీరు ఏం చేయగలిగారు? ఏమీ చేయలేకపోయారు. ఇది భవిష్యత్తులో మీకు పెద్ద తలనొప్పిని తెచ్చిపెడుతుంది'అని కనేరియా పీసీబీని హెచ్చరించాడు. ఐసీసీ టోర్నీల్లో భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ మరే మ్యాచ్‌కు ఉండదంటే అతిశయోక్తి కాదు. ఈ మ్యాచ్ ద్వారానే ఐసీసీకి అత్యధిక ఆదాయం వస్తుంది. అందుకే ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్, పాక్ కనీసం ఒక్క మ్యాచ్ ఆడేలా షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. గత ఐదు సార్లు భారత్‌తో తలపడిన అన్ని మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న పాక్ జట్టు, ఈసారి భారత్‌పై తమ పేలవ రికార్డును మార్చుకోవాలని పట్టుదలగా ఉంది. మరోవైపు పాక్‌పై తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భారత్ భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# అప్పలసూరిగా జగపతిబాబు

ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్

స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.





# టూపీస్‌లో నటాషా దుమారం

ఇటీవల నటాషా స్టాంకోవిక్ లో చాలా మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా హార్థిక్ పాండ్యాకు విడాకులిచ్చిన తర్వాత ఈ భామ అన్‌లిమిటెడ్ గా చెలరేగిపోతోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇటీవల నటాషా వరుస ఫోటోషూట్లు చూడగానే ఈ కామెంట్ లు రొటీన్ గా మారాయి. ఇక ఈ విదేశీ అందాల భామ సోషల్ మీడియా ఫాలోవర్స్ కి కావాల్సినంత ట్రీట్ అందుబాటులో ఉంది. ఇదంతా చూస్తుంటే.. కచ్చితంగా హార్థిక్ మాజీ భార్య స్టాంకోవిక్ నటిగా బాలీవుడ్ లో రీఎంట్రీ కోసం ప్రయత్నిస్తోందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలా కాకుండా సోషల్ మీడియాలో ఫాలోవర్లను పెంచుకోవడం ద్వారా ఆదాయ సాముపార్జన కోసమే ఇలా చేస్తోందా? అసలు నటాషా ఉద్ధేశమేమిటి? వారసుడు అగస్త్య పాండ్య ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడు? ఒక బిడ్డ పుట్టాక విడాకులు ఇచ్చి ఇలా చేయడం సరైనదేనా? హార్థిక్ పాండ్యాతో నటాషా స్నేహం కొనసాగుతున్నట్టేనా? లేనట్టా? అంటూ రకరకాల ప్రశ్నలు సంధిస్తున్నారు నెటిజనులు. నిజానికి నటాషా స్టాంకోవిక్ మోడల్ కం నటిగా ఇప్పటికే అనుభవం ఘడించింది. విడాకుల తర్వాత తిరిగి తన కెరీర్‌పై దృష్టి పెడుతున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం.. ఫోటోషూట్లు చేయడం అనేది గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి సాధారణం. ఇది బాలీవుడ్‌లో కొత్త అవకాశాల కోసం.. అలాగే బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం కోసం చేసే ప్రయత్నం అని అభిమానులు భావిస్తున్నారు.

నటాషా ఇటీవలి సోషల్ మీడియా పోస్టులు పరిశీలిస్తే.. తన వ్యక్తిగత స్వేచ్ఛను.. కెరీర్‌ను ఎంజాయ్ చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గత వారం రోజులుగా నటాషా పూల్ సైడ్ ట్రీట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇప్పుడు మరోసారి టూపీస్ ధరించి స్విమ్మింగ్ పూల్ లో వేడి పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోలు నెట్ లో వైరల్ గా షేర్ అవుతున్నాయి.

# విజయ్ దేవరకొండ పెళ్లి

## ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్



టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు

టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్–అర్జున్ సంగీతాన్ని అందించారు.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463